మనం
హైదరాబాద్
రంగారెడ్డి | మేడ్చల్
ఆదివారం | 18 | అక్టోబర్ | 2026 పేజీలు: 10

# పారిశుద్ధ్య కార్మికుల సేవలకు సలాం..

## కాళ్లు కడిగి సత్కరించిన శ్రీ రామ్ వెంకటేష్..



సేవా సంకల్ప్ అభియాన్‌లో భాగంగా వినూత్న కార్యక్రమం..

పేద మహిళలు, కార్మికులకు చీరల పంపిణీ చేసిన కేంద్రమంత్రి..



*సికింద్రాబాద్, అక్టోబర్ 17 (మనం న్యూస్) నగర పరిశుభ్రత, ప్రజారోగ్య పరిరక్షణలో పారిశుద్ధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివని సికింద్రాబాద్ మహంకాళి జిల్లా బీజేపీ ఇంటెలెక్చువల్ సెల్ ఇన్చార్జి డాక్టర్ శ్రీరామ్ వెంకటేష్ పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన సేవా సంకల్ప్ అభియాన్లో భాగంగా తార్నాక స్ట్రీట్ నంబర్-3లో పారిశుద్ధ్య కార్మికుల కాళ్లు కడిగి పాదసేవ చేసి వారిని ఘనంగా సత్కరించారు.*

2

# ప్రమాదాల నివారణకు

## ట్రాఫిక్ నిబంధనలను పాటించాలి



జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్

2

*మేడ్చల్, అక్టోబర్ 17: ( మనం జిల్లా ప్రతినిధి): ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అన్నారు. సమన్వయంతో కూడిన చర్యలునిరంతర పర్యవేక్షణ ద్వారా రోడ్డు భద్రతను మెరుగుపరచడం, ప్రమాదాలను తగ్గించడం పట్ల జిల్లా పరిపాలన తన కట్టుబాటును పునరుద్ఘాటించిందని పేర్కొన్నారు.*

# అప్పు పుట్టడం లేదు ఊరికి ప్రయాణం..ఎలా?

### పెరిగిన ఖర్చులు.. తీరని బాధ్యతలు..
### సామాన్యుడికి తప్పని ఆర్థిక ఇబ్బందులు

పండుగకు ఊరెళ్లాలన్నా.. కుటుంబంతో సొంతూరిలో నాలుగు రోజులు గడపాలన్నా.. సామాన్యుడికి ఆర్థిక ఇబ్బందులు తప్పడం లేదు. ఒకప్పుడు పండుగ వచ్చిందంటే చాలు.. కుటుంబ సభ్యులు, పిల్లాపాపలతో కలిసి సొంతూరికి వెళ్లేందుకు ఎంతో ఉత్సాహం చూపేవారు. కానీ నేడు పరిస్థితులు మారిపోయాయి. నిత్యావసర వస్తువుల ధరలు పెరగడం, ఇంటి అద్దెలు, పిల్లల చదువులు, వైద్య ఖర్చులు, అప్పుల వాయిదాలు వంటి బాధ్యతలతో చేతిలో డబ్బులు నిలవడం లేదు. అత్యవసరంగా ఊరికి వెళ్లాల్సి వచ్చినా ప్రయాణ ఖర్చుల కోసం అప్పు చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది.

3



# అన్నోజిగూడలో అన్నపూర్ణాదేవిగా గాయత్రీ మాత దర్శనం

### భక్తిశ్రద్ధలతో నవచండీ హోమం... ప్రత్యేక పూజలు
### అమ్మవారి సన్నిధిలో ఆధ్యాత్మిక శోభ
### వైభవంగా గణపతి, లక్ష్మీగణపతి, నవగ్రహ పూజలు
### భక్తిశ్రద్ధలతో నిత్య కుంకుమార్చనలు.. ఘనంగా అన్నదానం
### పెద్ద సంఖ్యలో తరలివచ్చిన భక్తులు, ప్రముఖులు

3

ఘట్కేసర్ మనం న్యూస్ అక్టోబర్ 17: మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పోచారం డివిజన్ 8 అన్నోజిగూడ గాయత్రీ మాత ఆలయంలో శనివారం ఆధ్యాత్మిక సందడి నెలకొంది. ఆలయంలో అమ్మవారు అన్నపూర్ణాదేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ప్రత్యేక అలంకరణలో కొలువుదీరిన అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. వేదమంత్రోచ్చారణలు, మంగళహారతులు, ప్రత్యేక పూజలతో ఆలయ ప్రాంగణం భక్తిపారవశ్యంతో నిండిపోయింది.



# ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నిబంధనలను పాటించాలి

**జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్**

మేడ్చల్, అక్టోబర్ 17: ( మనం జిల్లా ప్రతినిధి): ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అన్నారు.

సమన్వయంతో కూడిన చర్యలునిరంతర పర్యవేక్షణ ద్వారా రోడ్డు భద్రతను మెరుగుపరచడం, ప్రమాదాలను తగ్గించడం పట్ల జిల్లా పరిపాలన తన కట్టుబాటును పునరుద్ఘాటించిందని పేర్కొన్నారు.

శనివారం మేడ్చల్లోని ఇంటిగ్రేటెడ్ జిల్లా కార్యాలయాల సముదాయం లో జిల్లా రోడ్డు భద్రతా కమిటీ సమావేశం అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) అధ్యక్షతన నిర్వహించారు.

జిల్లాలో రోడ్డు భద్రతా చర్యల అమలును సమీక్షించడానికి, రోడ్డు ప్రమాదాలను తగ్గించడానికి ప్రజలకు సురక్షిత ప్రయాణం కల్పించడానికి తీసుకోవలసిన చర్యలపై చర్చించారు.

జిల్లా రోడ్డు భద్రతా కమిటీ సభ్య కార్యదర్శి అయిన మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా రోడ్లు భవనాల శాఖ కార్యనిర్వాహక ఇంజనీరు పి. జలందర్ సమావేశ కార్యసూచిని ప్రవేశపెట్టి, గత సమావేశ నిర్ణయాలపై తీసుకున్న చర్యలను సమీక్షించారు. ప్రమాద ప్రబల ప్రాంతాలు, రోడ్డు సూచికల ఏర్పాటు, వేగ నియంత్రణ చర్యలు, పాదచారుల భద్రత, రోడ్డు మార్కింగ్లు, వీధి దీపాలు వివిధ శాఖల మధ్య సమన్వయం వంటి అంశాలపై విస్తృతంగా చర్చ జరిగింది.



అధ్యక్షులు గుర్తించిన రోడ్డు భద్రతా సమస్యలపై సంబంధిత శాఖలు తక్షణ చర్యలు తీసుకోవాలని, భద్రతా చర్యల సమర్థవంతమైన అమలుకు శాఖల మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేయాలని ఆదేశించారు. ట్రాఫిక్ నియమాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించడం మరియు ప్రమాదానికి గురయ్యే ప్రాంతాలలో కఠిన అమలు చేపట్టడంపై ప్రత్యేక దృష్టి సారించారు.

ఈ సమావేశానికి పోలీసు శాఖ, రవాణా శాఖ, రోడ్లు భవనాల శాఖ, పంచాయతీరాజ్ శాఖ, మున్సిపల్ పరిపాలన, జాతీయ రహదారుల అధికారులు మరియు ఇతర సంబంధిత శాఖల అధికారులు హాజరై చర్చల్లో పాల్గొన్నారు.జిల్లా రోడ్డు భద్రతా కమిటీ సభ్యులు జైపాల్ రెడ్డి ఇతర కమిటీ సభ్యులు హాజరయ్యారు.

## పారిశుధ్య కార్మికుల సేవలకు సలాం..
## కాళ్లు కడిగి సత్కరించిన శ్రీ రామ్ వెంకటేష్..



**సేవా సంకల్ప్ అభియాన్ లో భాగంగా వినూత్న కార్యక్రమం..**

**పేద మహిళలు, కార్మికులకు చీరల పంపిణీ చేసిన కేంద్రమంత్రి..**

సికింద్రాబాద్, అక్టోబర్ 17 (మనం న్యూస్) నగర పరిశుభ్రత, ప్రజారోగ్య పరిరక్షణలో పారిశుధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివని సికింద్రాబాద్ మహంకాళి జిల్లా బీజేపీ ఇంటెలెక్చువల్ సెల్ ఇన్చార్జి డాక్టర్ శ్రీరామ్ వెంకటేష్ పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన సేవా సంకల్ప్ అభియాన్లో భాగంగా తార్నాక స్ట్రీట్ నంబర్-3లో పారిశుధ్య కార్మికుల కాళ్లు కడిగి పాదసేవ చేసి వారిని ఘనంగా సత్కరించారు. అనంతరం వారితో కలిసి ముచ్చటించి కార్మికుల పట్ల గౌరవాభిమానాలను చాటుకున్నారు. తెల్లవారుజామునే విధులకు హాజరవుతూ ఎండ, వాన, చలి అనే తేడా లేకుండా నగరాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు కార్మికులు నిరంతరం శ్రమిస్తున్నారని శ్రీరామ్ వెంకటేష్ కొనియాడారు. వారి సేవలు ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ఎంతో కీలకమని, పరిశుభ్రమైన పరిసరాల వెనుక వారి కృషి ఎంతో ఉందని అన్నారు. సమాజం కోసం నిస్వార్థంగా పనిచేస్తున్న కార్మికుల సేవలను గుర్తించి గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. వారి కాళ్లు కడిగి సత్కరించడం ద్వారా సేవాభావం, మానవత్వం, కార్మికుల పట్ల గౌరవాన్ని చాటుకునే అవకాశం లభించిందని తెలిపారు. ఇదే సందర్భంగా తార్నాకలో నిర్వహించిన సేవా సంకల్ప్ అభియాన్ ముగింపు వేడుకల్లో కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని పేద మహిళలు, పారిశుధ్య కార్మికులకు చీరలు పంపిణీ చేశారు. సమాజంలోని బలహీన వర్గాలకు అండగా నిలవడం, మహిళలను గౌరవించడం, ప్రజాసేవను సామాజిక బాధ్యతగా స్వీకరించడం లక్ష్యంగా ఈ కార్యక్రమాలు చేపట్టినట్లు శ్రీరామ్ వెంకటేష్ వివరించారు. ప్రధాని





నరేంద్ర మోదీ సేవా స్ఫూర్తితో ప్రజలకు మరింత చేరువగా ఉంటూ, 'తార్నాక సేవా-25' కార్యక్రమాల ద్వారా ప్రజలకు ప్రయోజనం చేకూర్చే సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని తెలిపారు..ఈ కార్యక్రమంలో తార్నాక డివిజన్ అధ్యక్షుడు కంటే కరుణాకర్, మేకల సారంగపాణి, అలేటి అనూష, కృష్ణ గౌడ్, ఆసరోజ్ ప్రకాష్ గౌడ్, కుల శ్రీనివాస్, దేవా, రాగి శ్రీనివాస్, శివ గౌడ్, పవన్ తదితర బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# ఘట్‌కేసర్‌లో శాంతిభద్రతలపై ప్రత్యేక నజర్

**నూతన సీఐగా బాధ్యతలు చేపట్టిన పి. కిరణ్**

**నేరాల కట్టడికి పటిష్ఠ చర్యలు**

**అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేస్తామని స్పష్టీకరణ**

**ప్రజల ఫిర్యాదుల పరిష్కారానికి తొలి ప్రాధాన్యం**

**చట్టాన్ని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక**



ఘట్కేసర్ మనం న్యూస్ అక్టోబర్ 17: ఘట్కేసర్ పోలీస్స్టేషన్ నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్గా పి. కిరణ్ బాధ్యతలు స్వీకరించారు. పోలీస్స్టేషన్లో బాధ్యతలు చేపట్టిన ఆయనకు సిబ్బంది స్వాగతం పలికారు. 2012 బ్యాచ్కు చెందిన కిరణ్ గతంలో మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పలు విభాగాల్లో విధులు నిర్వహించారు. పోలీస్ కమిషనర్ కార్యాలయం నుంచి బదిలీపై ఘట్కేసర్కు వచ్చారు.

**నేరస్తులకు చెక్.. ప్రజలకు భరోసా!**

పోలీస్స్టేషన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు పెద్దపీట వేస్తామని సీఐ కిరణ్ స్పష్టం చేశారు. నేరాల నియంత్రణకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించి అమలు చేస్తామని తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలు, చట్టవిరుద్ధ చర్యలకు పాల్పడే వారిపై కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. ప్రజల భద్రత విషయంలో ఎలాంటి రాజీ ఉండదని పేర్కొన్నారు.

**ఫిర్యాదుల పరిష్కారంలో పారదర్శకత**

పోలీస్స్టేషన్కు వచ్చే ప్రతి ఫిర్యాదును నిష్పక్షపాతంగా పరిశీలించి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. సామాన్య ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. పోలీసులపై ప్రజల్లో విశ్వాసం పెంపొందించడమే లక్ష్యంగా పనిచేస్తామని వివరించారు.

**ప్రజల సహకారంతోనే నేరాల కట్టడి!**

పోలీస్ సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ క్షేత్రస్థాయిలో నిఘా పెంచుతామని సీఐ కిరణ్ వెల్లడించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిని ఉపేక్షించబోమన్నారు. ప్రజలు తమ పరిసరాల్లో జరిగే అనుమానాస్పద కార్యకలాపాలను పోలీసుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ప్రజలతో స్నేహపూర్వకంగా వ్యవహరిస్తూనే నేరస్తుల విషయంలో కఠినంగా ఉంటామని స్పష్టం చేశారు. ప్రజల రక్షణే ప్రధాన ధ్యేయంగా, చట్టబద్ధంగా విధులు నిర్వహిస్తూ ఘట్కేసర్ పోలీస్స్టేషన్ పరిధిలో ప్రశాంత వాతావరణాన్ని కొనసాగించేందుకు కృషి చేస్తామని నూతన సీఐ పి. కిరణ్ తెలిపారు...

# ఏపీఎల్లో టేబుల్ టాపర్గా కాకతీయ నైట్స్

హైదరాబాద్, అక్టోబర్ 17 (మనం న్యూస్) : ఆర్చరీ ప్రీమియర్ లీగ్(ఏపీఎల్) రెండో సీజన్లో కాకతీయ నైట్స్ 6-0తో మైటీ మరాఠాస్పై విజయం సాధించి లీగ్ దశను టేబుల్ టాపర్గా ముగించింది. శనివారం నెక్లెస్ రోడ్లోని పీపుల్స్ ప్లాజాలో జరిగిన మ్యాచ్లో నికో వీనర్, వెన్నం జ్యోతి సురేఖ 60కి 60 పాయింట్లు సాధించి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించారు. మరాఠాస్




తరపున బొమ్మదేవర ధీరజ్, అలెజాంద్రా వాలెంటియా పోరాడినా ఫలితం దక్కలేదు.

కాకతీయ నైట్స్ స్టార్ ఆర్చర్ నీరజ్ చౌహాన్కు విశ్రాంతినిచ్చింది. ఏపీఎల్ నిర్వహణను వరల్ ఆర్చరీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, 1992 స్పెయిన్ ఒలింపిక్ స్వర్ణ పతక విజేత జువాన్ కార్లోస్ హోల్ గాడో ప్రశంసించారు

# అన్నోజిగూడలో అన్నపూర్ణాదేవిగా గాయత్రీ మాత దర్శనం

**భక్తిశ్రద్ధలతో నవచండీ హోమం...**
**ప్రత్యేక పూజలు**
**అమ్మవారి సన్నిధిలో ఆధ్యాత్మిక శోభ**
**వైభవంగా గణపతి, లక్ష్మీగణపతి,**
**నవగ్రహ పూజలు**
**భక్తిశ్రద్ధలతో నిత్య కుంకుమార్చనలు..**
**ఘనంగా అన్నదానం**
**పెద్ద సంఖ్యలో తరలివచ్చిన భక్తులు,**
**ప్రముఖులు**





ఘట్కేసర్ మనం న్యూస్ అక్టోబర్ 17: మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పోచారం డివిజన్ 8 అన్నోజిగూడ గాయత్రీ మాత ఆలయంలో శనివారం ఆధ్యాత్మిక సందడి నెలకొంది. ఆలయంలో అమ్మవారు అన్నపూర్ణాదేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ప్రత్యేక అలంకరణలో కొలువుదీరిన అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. వేదమంత్రోచ్చారణలు, మంగళహారతులు, ప్రత్యేక పూజలతో ఆలయ ప్రాంగణం భక్తిపారవశ్యంతో నిండిపోయింది.

అమ్మవారి ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో భాగంగా గణపతి, లక్ష్మీగణపతి, నవగ్రహ సహిత నవచండీ హోమాన్ని వేదపండితుల ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. లోకకల్యాణం, ప్రజల సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, సిరిసంపదలు కలగాలని ఆకాంక్షిస్తూ ప్రత్యేక పూజలు చేపట్టారు. అనంతరం అమ్మవారికి నిత్య కుంకుమార్చనలు, విశేష హారతులు సమర్పించారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.

## ఘనంగా అన్నదాన కార్యక్రమం

పూజా కార్యక్రమాల అనంతరం పావులూరి నారాయణరెడ్డి, వనజ, వినోద్, రాజేష్, లోకేష్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయానికి వచ్చిన భక్తులకు భోజన సదుపాయం కల్పించారు. అన్నపూర్ణాదేవి అవతారంలో అమ్మవారు దర్శనమిచ్చిన రోజున అన్నదానం నిర్వహించడం విశేషంగా నిలిచింది. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు.

## ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ప్రముఖులు

ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో పోచారం మాజీ మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ రెడ్డియా నాయక్, రాష్ట్ర గిరిజన నాయకుడు జితేందర్ నాయక్ పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజల్లో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు.

ఈ సందర్భంగా ఆలయానికి విచ్చేసిన భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల్లో భక్తిభావాన్ని, ఐక్యతను పెంపొందిస్తాయని పలువురు అభిప్రాయపడ్డారు.

భక్తులతో కళకళలాడిన ఆలయ ప్రాంగణం

ఈ కార్యక్రమంలో నాయకులు రాజేశ్వర్ రెడ్డి, ఎట్టల్ రెడ్డి, శంకర్ రెడ్డి, మురళి, లక్ష్మణ్ యాదవ్, సంతోష్ నాయక్, వినయ్ రెడ్డి, రామానందం, శ్రీకాంత్, శివ, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు. అలాగే కార్తిక్ పంతులు, కౌశిక్ పంతులు, రామ్మూర్తి పంతులు, ప్రసాద్ పంతులు, వేణుగోపాల్ పంతులు, వినీల్, కౌశల్, నవనీత్తో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

అమ్మవారి నామస్మరణ, వేదమంత్రాల నడుమ జరిగిన ప్రత్యేక పూజలు ఆలయంలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పాయి. భక్తుల రాకతో ఆలయ ప్రాంగణం కళకళలాడింది. అన్నపూర్ణాదేవి అలంకరణలో అమ్మవారి దర్శనం, నవచండీ హోమం, కుంకుమార్చనలు, అన్నదాన కార్యక్రమాలతో అన్నోజిగూడ గాయత్రీ మాత ఆలయం భక్తిశోభను సంతరించుకుంది.

# అప్పు పుట్టడం లేదు ఊరికి ప్రయాణం..ఎలా?

**పెరిగిన ఖర్చులు.. తీరని బాధ్యతలు..**
**సామాన్యుడికి తప్పని ఆర్థిక ఇబ్బందులు**

పండుగకు ఊరెళ్లాలన్నా.. కుటుంబంతో సొంతూరిలో నాలుగు రోజులు గడపాలన్నా.. సామాన్యుడికి ఆర్థిక ఇబ్బందులు తప్పడం లేదు. ఒకప్పుడు పండుగ వచ్చిందంటే చాలు.. కుటుంబ సభ్యులు, పిల్లాపాపలతో కలిసి సొంతూరికి వెళ్లేందుకు ఎంతో ఉత్సాహం చూపేవారు. కానీ నేడు పరిస్థితులు మారిపోయాయి. నిత్యావసర వస్తువుల ధరలు పెరగడం, ఇంటి అద్దెలు, పిల్లల చదువులు, వైద్య ఖర్చులు, అప్పుల వాయిదాలు వంటి బాధ్యతలతో చేతిలో డబ్బులు నిలవడం లేదు. అత్యవసరంగా ఊరికి వెళ్లాల్సి వచ్చినా ప్రయాణ ఖర్చుల కోసం అప్పు చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది.



మేడ్చల్, అక్టోబర్ 17: ( మన జిల్లా ప్రతినిధి ): నెలంతా కష్టపడి పనిచేసి సంపాదించిన జీతం ఇంటి ఖర్చులకే సరిపోతోంది. జీతం వచ్చిన కొద్ది రోజుల్లోనే అద్దె, కిరాణా, కరెంటు బిల్లులు, పిల్లల స్కూల్ ఫీజులు, ఇతర అవసరాలకు డబ్బులు ఖర్చవుతున్నాయి. అనుకోని ఖర్చు ఎదురైతే ఎవరిని అడగాలో తెలియని పరిస్థితి. అప్పు అడిగితే గతంలో తీసుకున్న అప్పులు తీర్చాలని చెబుతున్నారు. తెలిసినవారి దగ్గర అడగాలన్నా మొహమాటం.. అడగకపోతే అవసరం తీరని పరిస్థితి. దీంతో సామాన్య కుటుంబాలు ఆర్థిక ఒత్తిడిని ఎదుర్కొంటున్నాయి.




## పండుగ వచ్చినా.. ఊరికి వెళ్లలేని పరిస్థితి!

పట్టణాల్లో ఉపాధి కోసం ఉంటున్న అనేక కుటుంబాలకు పండుగల సమయంలో సొంతూరికి వెళ్లడం ఒక భావోద్వేగంతో కూడిన విషయం. తల్లిదండ్రులను కలవాలని, బంధువులతో సమయం గడపాలని, చిన్ననాటి స్నేహితులను పలకరించాలని ప్రతి ఒక్కరికీ ఉంటుంది. కానీ ప్రయాణ ఖర్చులు, కుటుంబ సభ్యుల రాకపోకల వ్యయాలు భారంగా మారుతున్నాయి. బస్సు ఛార్జీలు, ఇతర ప్రయాణ ఖర్చులతో పాటు ఊరికి వెళ్లిన తర్వాత అయ్యే ఖర్చులను తలచుకొని కొందరు ప్రయాణాన్ని వాయిదా వేసుకుంటున్నారు. మరికొందరు తప్పనిసరి పరిస్థితుల్లో అప్పు చేసి ప్రయాణం చేస్తున్నారు.

## అప్పు అడిగితే దొరకట్లే.. అడగకపోతే అవసరం తీరట్లే!

గతంలో అవసరమైతే స్నేహితులు, బంధువుల దగ్గర కొంత డబ్బు తీసుకొని పని పూర్తి చేసుకునేవారు. ఇప్పుడు ప్రతి ఒక్కరూ తమ తమ ఖర్చులతో సతమతమవుతుండటంతో అప్పు అడిగినా సాయం అందని పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఒకవైపు పెరుగుతున్న ఖర్చులు.. మరోవైపు తగ్గని బాధ్యతలు.. ఇంకోవైపు ఆదాయానికి, ఖర్చులకు మధ్య పెరుగుతున్న అంతరం సామాన్యుడిని ఆందోళనకు గురిచేస్తోంది. చిన్న అవసరానికి కూడా డబ్బుల కోసం ఇబ్బంది పడాల్సి వస్తుండటంతో కుటుంబాల్లో మానసిక ఒత్తిడి పెరుగుతోంది.

## ఆడంబరాల కంటే అవసరాలకే ప్రాధాన్యం ఇవ్వాలి

ఆర్థిక ఇబ్బందుల సమయంలో కుటుంబ సభ్యులు పరస్పరం సహకరించుకోవడం అవసరం. ప్రయాణానికి ముందుగానే ఖర్చులను అంచనా వేసుకోవాలి. అవసరమైన మేరకే ఖర్చు చేయాలి. సాధ్యమైనంత వరకు చిన్న మొత్తమైనా పొదుపు చేసుకోవడం అలవాటు చేసుకోవాలి. ప్రయాణం కోసం అధిక వడ్డీకి అప్పులు చేయడం, తిరిగి చెల్లించలేని రుణాలు తీసుకోవడం వంటి వాటికి దూరంగా ఉండాలి. అత్యవసర పరిస్థితుల్లో కుటుంబ సభ్యులతో చర్చించి అందుబాటులో ఉన్న మార్గాలను ఎంచుకోవాలి.

## బంధాలు ముఖ్యం.. కానీ అప్పుల భారం కాకూడదు!

సొంతూరికి వెళ్లడం అంటే కేవలం ప్రయాణం మాత్రమే కాదు.. మనవాళ్లను కలవడం, ఆప్యాయతను పంచుకోవడం, కుటుంబ బంధాలను బలపరుచుకోవడం. అయితే ఆ ఆనందం కోసం తిరిగి తీర్చలేని అప్పుల భారాన్ని మోయాల్సిన పరిస్థితి రాకూడదు. పండుగైనా, కుటుంబ అవసరమైనా ఆర్థిక పరిస్థితికి అనుగుణంగా నిర్ణయాలు తీసుకోవడం మంచిది.



# గుండ్లపోచంపల్లి డివిజన్ ఎస్సీ సెల్ ప్రెసిడెంట్‌గా కుండ భానుచందర్

మేడ్చల్, అక్టోబర్ 17: ( మనం జిల్లా ప్రతినిధి): గుండ్లపోచంపల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ప్రెసిడెంట్గా కుండ భానుచందర్ రెండోసారి ఎన్నికయ్యారు.తనను నమ్మి మరోసారి బాధ్యతలు అప్పగించిన పార్టీ నాయకులకు హృదయపూర్వక కృతజ్ఞతలు

తెలుపుతున్నట్లు కుండా బాలచందర్ పేర్కొన్నారు.

ఈ సందర్భంగా కుండ భానుచందర్ మాట్లాడుతూ.. తనపై నమ్మకం ఉంచి రెండవసారి ఎస్సీ సెల్ ప్రెసిడెంట్గా అవకాశం కల్పించిన మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డికి ,హరివర్ధన్ రెడ్డి కి , నక్క ప్రభాకర్ గౌడ్ కి, మేడ్చల్ జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ కావలి చెన్నయ్య, టీపీసీసీ ఎస్సీ సెల్ జనరల్ సెక్రటరీ మురళీ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు.

తనకు ఈ బాధ్యతను అప్పగించిన నాయకుల నమ్మకాన్ని తప్పకుండ నిలబెట్టుకుంటూ, గుండ్లపోచంపల్లి 299 డివిజన్ లో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, కృషి చేస్తానని కుండా భానుచందర్ తెలిపారు

# నవరాత్రుల ఎనిమిదో రోజు.. మహాగౌరి అమ్మవారి అవతారం విశిష్టత

**తెల్లని దివ్యకాంతులతో దర్శనమిచ్చే జగన్మాత.. పవిత్రత, శాంతి, సౌభాగ్యాలకు ప్రతీకగా ఆదిశక్తి**

**భక్తుల కష్టాలను తొలగించి శుభాలను ప్రసాదించే మహాగౌరి దేవి**

**మనం పాఠకుల కోసం ప్రత్యేక కథనం**

మేడ్చల్, అక్టోబర్ 17 : ( మనం జిల్లా ప్రతినిధి ): నవరాత్రి ఉత్సవాల్లో ఎనిమిదో రోజుకు ఎంతో ఆధ్యాత్మిక ప్రాధాన్యత ఉంది. నవదుర్గల్లో ఎనిమిదో రూపమైన మహాగౌరి అమ్మవారిని ఈ రోజున భక్తులు భక్తిశ్రద్ధలతో ఆరాధిస్తారు. తెల్లని దివ్యకాంతులతో ప్రకాశించే అమ్మవారు పవిత్రత, శాంతి, కరుణ, సౌభాగ్యాలకు ప్రతీకగా నిలుస్తారు. భక్తుల కష్టాలను తొలగించి, జీవితాల్లో సుఖసంతోషాలు నింపే తల్లిగా మహాగౌరి దేవిని కొలుస్తారు.

### మహాగౌరి అనే పేరు వెనుక అర్థం ఏమిటి?

'మహా' అంటే గొప్పది, 'గౌరి' అంటే తెల్లని కాంతితో ప్రకాశించేది లేదా స్వచ్ఛతకు ప్రతీకగా నిలిచేది. ఈ రెండు పదాల కలయికతో మహాగౌరి అనే పేరు ఏర్పడింది. అమ్మవారి రూపం పవిత్రతకు, నిర్మలమైన మనసుకు, ప్రశాంతతకు ప్రతీకగా భావిస్తారు.

పురాణ సంప్రదాయాల ప్రకారం, పార్వతీదేవి శివుడిని భర్తగా పొందేందుకు దీర్ఘకాలం కఠోర తపస్సు ఆచరించారు. ఆ తపస్సు కారణంగా ఆమె శరీరఛాయ నల్లగా మారిందని, అనంతరం శివుడి అనుగ్రహంతో ఆమె తెల్లని దివ్యకాంతితో ప్రకాశించారని కథనం. ఈ రూపాన్నే మహాగౌరిగా ఆరాధిస్తారు.



### అమ్మవారి దివ్యరూపం.. విశిష్టత

మహాగౌరి అమ్మవారు తెల్లని వస్త్రాలను ధరించి, తెల్లని వర్ణంతో ప్రకాశిస్తూ భక్తులకు దర్శనమిస్తారు. సాధారణంగా నాలుగు చేతులతో చిత్రించబడే ఈమె ఒక చేతిలో త్రిశూలం, మరో చేతిలో డమరుకం ధరించి, మిగిలిన రెండు చేతులతో అభయముద్ర, వరదముద్రలను ప్రదర్శిస్తారు. వృషభం అంటే తెల్లని ఎద్దు ఆమె వాహనంగా ప్రసిద్ధి చెందింది.

అమ్మవారి తెల్లని వర్ణం స్వచ్ఛతకు, శాంతికి ప్రతీక. త్రిశూలం శక్తిని, డమరుకం సృష్టి నాదాన్ని సూచిస్తాయని ఆధ్యాత్మిక సంప్రదాయాల్లో భావిస్తారు. అభయముద్ర భక్తులకు రక్షణను, వరదముద్ర అనుగ్రహాన్ని తెలియజేస్తాయి.

### పురాణ గాథలో మహాగౌరి అమ్మవారి ప్రాధాన్యత

పార్వతీదేవి తన తపస్సుతో శివుడిని ప్రసన్నం చేసుకున్న దివ్యరూపంగా మహాగౌరిని పురాణ సంప్రదాయాలు వివరిస్తాయి. ఆమె తపస్సు పట్టుదలకు, ఆత్మనిగ్రహానికి, దృఢ సంకల్పానికి ప్రతీకగా నిలుస్తుంది.ఈ అవతారం ద్వారా మనసులోని మలినాలను తొలగించుకుని, మంచితనంతో జీవించాలని సందేశం లభిస్తుంది. ఎంతటి కష్టాలు ఎదురైనా పట్టుదలత ప్రయత్నిస్తే లక్ష్యాన్ని చేరుకోవచ్చనే స్ఫూర్తిని మహాగౌరి అమ్మవారి కథ అందిస్తుంది.

### ఎనిమిదో రోజు పూజల విశిష్టత

నవరాత్రుల ఎనిమిదో రోజును దుర్గాష్టమిగా కూడా జరుపుకుంటారు. ఈ రోజున భక్తులు మహాగౌరి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. పుష్పార్చన, దీపారాధన, నైవేద్య సమర్పణతో పాటు అమ్మవారి నామస్మరణ, మంత్రపఠనం చేస్తారు. కొన్ని సంప్రదాయాల్లో కన్యాపూజకు కూడా ప్రత్యేక ప్రాధాన్యత ఉంటుంది.మహాగౌరి అమ్మవారిని ఆరాధించడం వల్ల మనశ్శాంతి, శుభం, సౌభాగ్యం కలుగుతాయని భక్తుల విశ్వాసం. కుటుంబంలో సుఖసంతోషాలు నెలకొనాలని, కష్టాలు తొలగిపోవాలని, జీవితంలో మంచి మార్పులు రావాలని భక్తులు ప్రార్థిస్తారు. పూజా విధానాలు ప్రాంతీయ సంప్రదాయాలను బట్టి మారవచ్చు.

### నేటి సమాజానికి అమ్మవారి సందేశం

మహాగౌరి అమ్మవారి అవతారం నేటి సమాజానికి విలువైన సందేశాన్ని అందిస్తుంది. మనిషి బాహ్య సౌందర్యం కంటే అంతరంగంలోని మంచితనం, నిజాయితీ, కరుణ, సహనం ఎంతో ముఖ్యమైనవి. ఇతరులను గౌరవించడం, కష్టాల్లో ఉన్నవారికి సహాయం చేయడం, కుటుంబంలో ప్రేమాభిమానాలను పెంపొందించడం ద్వారా జీవితాన్ని మరింత అందంగా మార్చుకోవచ్చు.అలాగే, జీవితంలో ఎదురయ్యే సమస్యలకు నిరాశ చెందకుండా పట్టుదలతో ముందుకు సాగాలి. మనసును ప్రశాంతంగా ఉంచుకుని, ఆలోచనల్లో స్వచ్ఛతను పాటిస్తూ, మంచి పనులు చేయడానికి ప్రయత్నించాలి. ఇదే మహాగౌరి అమ్మవారి



అవతారం అందించే అంతరార్థం.

### పవిత్రత, శాంతి, సౌభాగ్యాలకు ప్రతీక

నవరాత్రుల ఎనిమిదో రోజు మహాగౌరి అమ్మవారిని ఆరాధించడం భక్తులకు ఆధ్యాత్మిక ఆనందాన్ని అందిస్తుంది. ఆమె దివ్యరూపం మనసులోని అశాంతిని తొలగించి, మంచితనం వైపు నడవాలని గుర్తుచేస్తుంది. భక్తి, పట్టుదల, కరుణ, పవిత్రతతో కూడిన జీవనమే నిజమైన శ్రేయస్సుకు మార్గమని ఈ అవతారం చాటిచెబుతుంది.

**శ్రీనివాస్ రెడ్డి**
మనం జిల్లా ప్రతినిధి



# హైతాబాద్‌లో నూతన రేషన్ కార్డుల పంపిణీ

**సర్పంచ్ కర్రొళ్ల శాంతమ్మ చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేత**

**రేషన్ డీలర్ లింగారెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమం**

**పేద కుటుంబాలకు ఆహార భద్రత కల్పించడమే లక్ష్యం : గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్**

షాబాద్, అక్టోబర్ 17 (మనం న్యూస్): తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రజలకు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం కొనసాగుతోంది. ఇందులో భాగంగా రేషన్ డీలర్ లింగారెడ్డి ఆధ్వర్యంలో హైతాబాద్ గ్రామ సర్పంచ్ కర్రొళ్ల శాంతమ్మ చేతుల మీదుగా శనివారం లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా అర్హులైన పేద కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు మరింత పారదర్శకంగా, సులభంగా అందే అవకాశం ఉంటుందని తెలిపారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమానికి గుడ్డి మల్కాపూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అలాగే లబ్ధిదారులకు ల్యామినేటెడ్ రేషన్ కార్డులను అందించారు. ప్రతి పేద కుటుంబానికి ఆహార భద్రతను మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం మరో ప్రతిష్ఠాత్మక సంక్షేమ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని ఈ సందర్భంగా వారు చెప్పుకొచ్చారు. అర్హత పొందిన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు చేరేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కార్డులు అందుకున్న లబ్ధిదారులు ప్రభుత్వానికి, కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కావలి రవి, మట్ట శేఖర్, కర్రొళ్ల యాదయ్య అత్తిలి శ్రీనివాస్ రెడ్డి, ఎండీ జహంగీర్,సత్తయ్య, కృష్ణ, నర్సింహా, శ్రీనివాస్, ఎండీ గౌస్, చాకలి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# నాచారం డివిజన్లో రూ.2.11 కోట్లతో అభివృద్ధి పనులకు శ్రీకారం

**ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చేతుల మీదుగా పలు కాలనీల్లో రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన.**

నాచారం, అక్టోబర్ 17 (మనం న్యూస్): నాచారం డివిజన్ పరిధిలోని 21వ డివిజన్లో రూ.2 కోట్ల 11 లక్షల వ్యయంతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి శంకుస్థాపన చేశారు. స్థానిక బీఆర్ఎస్ నాయకులు సాయిజెన్ శేఖర్, మేడల మల్లికార్జున్ గౌడ్‌తో కలిసి ఆయన పలు కాలనీల్లో రోడ్ల నిర్మాణ పనులను ప్రారంభించారు.

ఈ సందర్భంగా డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ రోడ్ల నిర్మాణ పనులు చేపట్టనున్నట్లు తెలిపారు.





### కాలనీల వారీగా అభివృద్ధి పనుల వివరాలు:

దుర్గానగర్, బాబా నగర్ బై లైన్ రోడ్లు: రూ.44.90 లక్షలు.
హనుమాన్ నగర్, బాబా నగర్ కాలనీ (ఎస్ ఫ్యాక్టరీ): రూ.42.80 లక్షలు.
రామిరెడ్డి నగర్ కాలనీ: రూ.44.30 లక్షలు.
కార్తికేయ నగర్ కాలనీ: రూ.44.90 లక్షలు.
గాంధీ నగర్ కాలనీ: రూ.34 లక్షలు.

ఈ నిధులతో ఆయా కాలనీల్లో వివిధ రోడ్ల నిర్మాణ పనులు చేపట్టనున్నారు. ఈ అభివృద్ధి పనులు పూర్తయితే స్థానిక ప్రజలకు రవాణా సౌకర్యాలు మెరుగుపడటంతో పాటు, కాలనీల్లో మౌలిక వసతులు మరింత అభివృద్ధి చెందనున్నాయి.

ఈ కార్యక్రమంలో డీఈ సాయి పృథ్వీ, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వివిధ కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# దివ్య మృతిపై సమగ్ర విచారణ జరపాలి..

**శ్రీకర ఆసుపత్రిలో అందించిన వైద్యంపై కుటుంబ సభ్యుల డిమాండ్**

**వైద్య నిర్లక్ష్యం జరిగిందో తేల్చాలి..**

**బాధ్యులపై చర్యలు తీసుకోవాలి**






కాప్రా సర్కిల్, అక్టోబర్ 17 (మనం న్యూస్): డెంగ్యూ జ్వరంతో చికిత్స పొందుతూ మృతి చెందిన యాప్రాల్కు చెందిన గండు శ్రీనివాస్ యాదవ్ కుమార్తె గండు దివ్య (21) మృతిపై నిష్పక్షపాతంగా సమగ్ర విచారణ జరిపి న్యాయం చేయాలని కుటుంబ సభ్యులు డిమాండ్ చేశారు. ఈసీఐఎల్లోని శ్రీకర ఆసుపత్రిలో దివ్యకు అందించిన వైద్యం, డిశ్చార్జి చేసిన విధానం, తిరిగి ఆసుపత్రిలో చేర్పించిన అనంతరం తీసుకున్న చర్యలపై సమగ్రంగా విచారణ జరపాలని కోరారు.

బీఎస్సీ అగ్రికల్చర్ చదువుతున్న దివ్య అధిక జ్వరంతో బాధపడటంతో కుటుంబ సభ్యులు తొలుత శ్రీకర ఆసుపత్రిలో చేర్పించారు. వైద్య పరీక్షల అనంతరం డెంగ్యూ జ్వరంగా నిర్ధారించి చికిత్స అందించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. అక్టోబర్ 13న ఆమెను ఆసుపత్రి నుంచి డిశ్చార్జి చేశారని పేర్కొన్నారు. అయితే, మరుసటి రోజు అక్టోబర్ 14న సాయంత్రం సుమారు 6 గంటలకు దివ్య ఆరోగ్య పరిస్థితి క్షీణించడంతో తిరిగి అదే ఆసుపత్రిలో చేర్పించారు. ఈ సందర్భంగా అక్కడ మరింత చికిత్స అందించడం సాధ్యం కాదని వైద్యులు తెలిపినట్లు కుటుంబ సభ్యులు వెల్లడించారు. దీంతో మెరుగైన వైద్యం కోసం అక్టోబర్ 15న సాయంత్రం 5 గంటల సమయంలో సికింద్రాబాద్లోని యశోద ఆసుపత్రికి తరలించారు.

యశోద ఆసుపత్రిలో చేర్పించిన సమయంలో దివ్య రక్తంలో చక్కెర స్థాయి 10గా ఉందని, రక్తపోటును నమోదు చేయలేని పరిస్థితి నెలకొందని, రక్తంలో ఇన్ఫెక్షన్ ఉన్నట్లు వైద్యులు తెలిపారని కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. వైద్యులు చికిత్స అందించినప్పటికీ అక్టోబర్ 16న తెల్లవారుజామున 5.30 గంటలకు గుండె ఆగిపోవడంతో దివ్య మృతి చెందినట్లు తెలిపారు.

**వైద్య చికిత్సపై అనేక ప్రశ్నలు.**

దివ్య ఆరోగ్య పరిస్థితి ఎందుకు క్షీణించింది? వ్యాధి తీవ్రతను సకాలంలో గుర్తించారా? అవసరమైన పరీక్షలు నిర్వహించి తగిన చికిత్స అందించారా? డిశ్చార్జి చేసే సమయంలో ఆమె ఆరోగ్య పరిస్థితిని పూర్తిస్థాయిలో అంచనా వేశారా? పరిస్థితి విషమించిన తర్వాత మరో ఆసుపత్రికి తరలించే నిర్ణయం సరైన సమయంలో తీసుకున్నారా? అనే అంశాలపై స్పష్టత రావాల్సి ఉందని కుటుంబ సభ్యులు అన్నారు.

శ్రీకర ఆసుపత్రిలో అందించిన చికిత్సకు సంబంధించిన వైద్య రికార్డులు, పరీక్షల నివేదికలు, డిశ్చార్జి వివరాలను సమగ్రంగా పరిశీలించి నిష్పక్షపాత విచారణ జరపాలని కోరారు. విచారణలో వైద్య నిర్లక్ష్యం జరిగినట్లు తేలితే బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



**దివ్యకు న్యాయం చేయాలని విజ్ఞప్తి**

కుమార్తెను కోల్పోయిన తమ బాధ వర్ణనాతీతమని కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. దివ్యను తిరిగి తీసుకురాలేకపోయినా, ఆమె మృతికి దారితీసిన పరిస్థితులు ఏమిటో తెలుసుకోవడం తమకు ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. ఈ ఘటనపై సంబంధిత అధికారులు స్పందించి సమగ్ర విచారణ చేపట్టాలని కోరారు. దివ్యకు న్యాయం చేయాలనే తమ డిమాండ్కు కుటుంబ సభ్యులు, స్నేహితులు, ప్రజాస్వామ్యవాదులు, న్యాయం కోరుకునే పౌరులు మద్దతుగా నిలవాలని విజ్ఞప్తి చేశారు.




# గ్రాడ్యుయేట్ ఓటర్ల నమోదుకు కాంగ్రెస్ హెల్ప్ డెస్క్

**మెట్టుగూడ వై జంక్షన్లో పట్టభద్రులకు అవగాహన..**

**అర్హులైన ప్రతి పట్టభద్రుడు ఓటరుగా నమోదు కావాలి: కేఎస్ శిల్పాచారి**

సికింద్రాబాద్, అక్టోబర్ 17 (మనం న్యూస్) రాబోయే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో అర్హులైన పట్టభద్రులు ఓటర్లుగా నమోదు చేసుకునేలా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సికింద్రాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే, ఇన్చార్జి ఆదం సంతోష్ కుమార్ ఆదేశాల మేరకు మెట్టుగూడ డివిజన్ లోని వై జంక్షన్ వద్ద జిల్లా అధికార ప్రతినిధి కేఎస్ శిల్పాచారి ఆధ్వర్యంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి పట్టభద్రుల నుంచి విశేష స్పందన లభించింది. హెల్ప్ డెస్క్ ద్వారా గ్రాడ్యుయేట్ ఓటరు నమోదు అర్హతలు, అవసరమైన పత్రాలు, దరఖాస్తు విధానంపై పట్టభద్రులకు వివరించారు. ఓటరుగా నమోదు చేసుకోవాలనుకున్న పలువురికి దరఖాస్తు ప్రక్రియలో సహకారం అందించారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు కీలకమని, అర్హులైన ప్రతి పట్టభద్రుడు తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకుని ఎన్నికల ప్రక్రియలో భాగస్వామి కావాలని శిల్పాచారి పిలుపునిచ్చారు. పట్టభద్రుల సమస్యలను శాసనమండలిలో సమర్థంగా వినిపించే నాయకత్వానికి మద్దతు ఇవ్వాలని ఆమె కోరారు. రాబోయే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో రామ్మోహన్ విజయం సాధిస్తారనే విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమాన్ని సందర్శించిన ఆదం సంతోష్ కుమార్ హెల్ప్ డెస్క్ నిర్వహణను పరిశీలించి, పట్టభద్రులకు అందిస్తున్న సేవలను అభినందించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటరు నమోదు ప్రక్రియపై అవగాహన కల్పించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ధీరెంగ్, గోపి, లింగం, రవికాంత్, అరుణ్, అబ్దుల్ భాయ్, జిత్తు, జామ అనిల్, ఇసాక్, రాజు, సావిత్రి, గీత, మాధవి తదితరులు పాల్గొన్నారు.

# రాజరాజేశ్వరి అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే శ్రీగణేష్

**కుమ్మరిగూడ ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు..**

**కంటోన్మెంట్ సుభిక్షంగా ఉండాలని, ప్రజలకు సుఖసంతోషాలు కలగాలని ఆకాంక్ష..**



సికింద్రాబాద్, అక్టోబర్ 17 (మనం న్యూస్) సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గంలోని కుమ్మరిగూడ శ్రీ శ్రీ శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి ఆలయంలో నిర్వహిస్తున్న శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఏడవ రోజు అమ్మవారు భవాని అలంకరణలో భక్తులకు దర్శనమివ్వగా, సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ ఆలయాన్ని సందర్శించి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు. అనంతరం ఎమ్మెల్యే శ్రీగణేష్ మాట్లాడుతూ, అమ్మవారి కృపతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. కంటోన్మెంట్ నియోజకవర్గం సుభిక్షంగా అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. శరన్నవరాత్రి ఉత్సవాలు తెలంగాణ ఆధ్యాత్మిక సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తూ ప్రజల్లో భక్తిభావాన్ని, ఐక్యతను మరింత బలోపేతం చేస్తున్నాయని పేర్కొన్నారు.

# నాగారం మాజీ కౌన్సిలర్ కౌకుట్ల అనంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

**అభిమానులు, వివిధ పార్టీల నాయకుల శుభాకాంక్షల వెల్లువ..**



నాగారం, అక్టోబర్ 17 (మనం న్యూస్): నాగారం డివిజన్ మాజీ కౌన్సిలర్ కౌకుట్ల అనంత్ రెడ్డి జన్మదిన వేడుకలు శనివారం అభిమానులు, వివిధ పార్టీల నాయకుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు రాజకీయ ప్రముఖులు, స్థానిక నాయకులు ఆయనను కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి, శాలువాలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకల్లో బీఆర్ఎస్ పార్టీ నాయకులు బందెల పరమేష్, మీసాల భాస్కర్, బీజేపీ నాయకులు కొకుట్ల రాహుల్ రెడ్డి, వామన్ రావుతో పాటు వివిధ పార్టీల నాయకులు, స్థానిక మున్సిపల్ ప్రముఖులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంత్ రెడ్డి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవిస్తూ, ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ, మాజీ కౌన్సిలర్గా నాగారం డివిజన్ అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి కొకుట్ల అనంత్ రెడ్డి అందించిన సేవలను కొనియాడారు. ప్రజలతో సత్సంబంధాలు కొనసాగిస్తూ, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆకాంక్షించారు. వివిధ రాజకీయ పార్టీల నాయకులు, అభిమానులు పార్టీలకతీతంగా తరలివచ్చి శుభాకాంక్షలు తెలపడంతో జన్మదిన వేడుకల ప్రాంగణంలో సందడి నెలకొంది. అభిమానుల కోలాహలం మధ్య వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో సాగాయి.

## ఘనంగా హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 206వ అన్నదాన కార్యక్రమం - 3100 మందికి భోజనం



మనం న్యూస్ // మియాపూర్, సెప్టెంబర్ 17:చందానగర్ లో హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి శనివారం నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమం ఈరోజు 206వ వారానికి చేరుకుని ఘనంగా జరిగింది. చందానగర్, గంగారం లోని హోప్ ఫౌండేషన్ కార్యాలయం వద్ద నిర్వహించిన ఈ కార్యక్రమంలో హోప్ ఫౌండేషన్ సభ్యురాలు అన్నే అపర్ణ స్వయంగా పాల్గొని నిరుపేదలకు, వృద్ధులకు, వికలాంగులకు ఆప్యాయంగా భోజనం వడ్డించారు. ఈ వారం 3100 మందికి పైగా కడుపునిండా భోజనం అందించడం విశేషం. ఈ సందర్భంగా అన్నే అపర్ణ మాట్లాడుతూ ఈ అన్నదాన ప్రయాణం నేడు 206వ వారానికి చేరుకోవడం చాలా సంతోషంగా ఉంది. ఆకలితో ఎవరూ నిద్రపోకూడదు అనే లక్ష్యంతో ప్రతి శనివారం తప్పకుండా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. 3100 మందికి అన్నం పెట్టగలగడం మా అదృష్టం. సేవే మన ధర్మం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు, వాలంటీర్లు, స్థానిక నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## రూ.60 లక్షలతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే మల్లారెడ్డి

శామీర్ పేట్ అక్టోబర్ 17 ( మనం ): మేడ్చల్ నియోజకవర్గ పరిధిలోని ముడుచింతలపల్లి మున్సిపాలిటీలో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. శనివారం మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని కొల్తూరు, ముడుచింతలపల్లి, జగన్గూడ, కేశవరం, అడ్డస్ పల్లి , పొన్నాల వార్డుల్లో సుమారు రూ.60 లక్షల వ్యయంతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు.

ఆయా వార్డుల్లో అండర్గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు, సీసీ రోడ్ల నిర్మాణంతో పాటు ఇతర మౌలిక సదుపాయాల కల్పనకు ఈ నిధులను వెచ్చించనున్నారు. స్థానిక అవసరాలకు అనుగుణంగా చేపట్టనున్న ఈ పనులతో గ్రామాల్లో మౌలిక వసతులు మెరుగుపడనున్నాయి.

ఈ కార్యక్రమంలో ముడుచింతలపల్లి మున్సిపల్ చైర్మన్ జాము రవి, వైస్ చైర్పర్సన్ శశిరేఖ, కౌన్సిలర్లు, మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మల్లేష్ గౌడ్, శ్రీకాంత్ రెడ్డి, పొరుపల్లి నాగరాజు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# చేవెళ్ల కోర్టులో అడిషనల్ ఛాంబర్ ప్రారంభం

**జిల్లా కోర్టులో 1.30 లక్షల కేసులు పెండింగ్**

**మొయినాబాద్ కేసులు ఇక చేవెళ్ల కోర్టులోనే పరిష్కారం**



చేవెళ్ల, అక్టోబర్ 17(మనం న్యూస్): జిల్లా కోర్టులో లక్షా 30 వేల కేసులు పెండింగ్లో ఉన్నాయని, వాటి సత్వర పరిష్కారానికి న్యాయవాదులు సహకరించాలని రంగారెడ్డి జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా సెషన్స్ జడ్జి కర్ల కుమార్ అన్నారు. చేవెళ్ల కోర్టు ఆవరణలో నూతన అడిషనల్ కోర్టు ఛాంబర్ను శనివారం నాడు ఆయన ప్రారంభించారు.

ఈ సందర్భంగా...... జిల్లా న్యాయమూర్తి మాట్లాడుతూ..... కోర్టుల్లో పెండింగ్ కేసుల తగ్గింపునకు న్యాయమూర్తులు, న్యాయవాదులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కోర్టు భవనం, బార్ అసోసియేషన్కు అవసరమైన మౌలిక సదుపాయాలను దశలవారీగా అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. న్యాయవ్యవస్థ సమర్థవంతంగా పనిచేయాలంటే అవసరమైన సౌకర్యాల కల్పనకు ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపాలని పేర్కొన్నారు.

రాజేంద్రనగర్ జిల్లా కోర్టులో ఉన్న మొయినాబాద్కు సంబంధించిన కేసులను చేవెళ్ల కోర్టుకు బదిలీ చేసినట్లు తెలిపారు. ఇకపై మొయినాబాద్కు సంబంధించిన కేసులు చేవెళ్ల కోర్టులోనే పరిష్కారమవుతాయని, దీంతో కక్షిదారులకు సమయం ఆదా అవుతుందని చెప్పారు. చేవెళ్ల కోర్టులో విద్యుత్ సమస్య పరిష్కారానికి గ్రీన్ ఛానల్ ద్వారా ప్రత్యేక చర్యలు తీసుకునేలా కృషి చేయాలని సూచించారు. కోర్టు అభివృద్ధికి దాతలు ముందుకొచ్చి సహకారం అందించడం అభినందనీయమన్నారు.



ఈ కార్యక్రమంలో చేవెళ్ల అదనపు జిల్లా న్యాయమూర్తి బి. శ్రీనివాసులు, సీనియర్ సివిల్ జడ్జి దశరథ రామయ్య, జూనియర్ సివిల్ జడ్జి విజయకుమార్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పి. మధుసూదన్ రెడ్డి, కార్యదర్శి మల్లేష్, మాజీ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మొకరం నర్సింహులు, సీనియర్ న్యాయవాదులు రాంరెడ్డి, గురువారెడ్డి, రఘునాథ్ రెడ్డి, సురేందర్ గౌడ్, సురేష్, ప్రభాకర్ రెడ్డి, చంద్రశేఖర్, నారాయణ, సత్యానందం, నర్సింహులు, గౌతమ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పాఠకులకు మెరుగైన సేవలు అందిస్తాం

**జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శి సి. వసుంధర**

మేడ్చల్, అక్టోబర్ 17: ( మనం జిల్లా ప్రతినిధి): జిల్లాలోని గ్రంథాలయాలకు వచ్చే పాఠకులకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపడతామని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శి సి. వసుంధర స్పష్టం చేశారు.జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో పలు అభివృద్ధి అంశాలపై సుదీర్ఘంగా చర్చించి, సంబంధిత ప్రతిపాదనలను ఆమోదించారు. జిల్లాలో నూతన గ్రంథాలయ భవనాల నిర్మాణం చేపట్టడం, ప్రస్తుతం ఉన్న గ్రంథాలయ భవనాలను ఆధునీకరించడం, పాఠకులకు అవసరమైన తాగునీరు, ఫర్నిచర్, పుస్తకాల ర్యాకులు తదితర మౌలిక సదుపాయాలను కల్పించడంపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు వారు తెలిపారు

ముఖ్యంగా పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువత, విద్యార్థులకు గ్రంథాలయాలను మరింత చేరువ చేయడానికి ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతామని పేర్కొన్నారు. గ్రంథాలయాల్లో చదువుకోవడానికి అనుకూలమైన వాతావరణాన్ని కల్పించడంతో పాటు, విద్యార్థులకు అవసరమైన పుస్తకాలు, పఠన సదుపాయాలను మెరుగుపరిచేందుకు కృషి చేస్తామని వెల్లడించారు.

గ్రంథాలయాలు కేవలం పుస్తక పఠన కేంద్రాలుగానే కాకుండా విద్యార్థులు, యువత విజ్ఞానాభివృద్ధికి, పోటీ పరీక్షల్లో విజయ సాధనకు తోడ్పడే విజ్ఞాన కేంద్రాలుగా అభివృద్ధి చెందేలా చర్యలు తీసుకుంటామని చైర్మన్, కార్యదర్శి తెలిపారు.

ఈ సమావేశంలో గ్రంథాలయ సంస్థ సభ్యులు పాల్గొని పలు అంశాలపై చర్చించారు.





## అమ్మవారి కృపతో అందరికి మంచి జరగాలి

**దుర్గమ్మ ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి**

**కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, గుండాల సర్పంచ్ బుచ్చిరెడ్డి**

చేవెళ్ల, అక్టోబర్ 17(మనం న్యూస్): దుర్గామాత అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, గుండాల సర్పంచ్ బుచ్చిరెడ్డి, శ్రీరామ్ రెడ్డి ఆకాంక్షించారు. దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని చేవెళ్ల మండలం గుండాల గ్రామంలో ప్రతిష్ఠించిన దుర్గామాత అమ్మవారిని వారు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ సందర్భంగా....

సర్పంచ్ మాట్లాడుతూ.....అమ్మవారి కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ప్రార్థించినట్లు తెలిపారు. దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రజల్లో భక్తిభావాన్ని పెంపొందించడంతో పాటు సోదరభావం, ఐక్యతను బలోపేతం చేస్తాయని పేర్కొన్నారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రతి ఒక్కరికీ మంచి జరగాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో గుండాల పీఏసీఎస్ చైర్మన్ బిక్షపతి, మాజీ సర్పంచ్ గణేష్, పీఏసీఎస్ డైరెక్టర్ గణేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అమ్మవారి భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ భూ పత్రాలతో స్థల విక్రయానికి యత్నం

**ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసిన కీసర పోలీసులు**





కీసర, అక్టోబర్ 17 (మనం న్యూస్): నకిలీ భూ పత్రాలను సృష్టించి, వాటి ఆధారంగా స్థలాన్ని అక్రమంగా విక్రయించేందుకు ప్రయత్నించిన కేసులో ఇద్దరు నిందితులను కీసర పోలీసులు అరెస్ట్ చేశారు. మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ పరిధిలోని కీసర పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ ఘటన చోటుచేసుకుంది.

పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రాంపల్లి గ్రామంలోని సర్వే నంబర్ 402లో ఉన్న ప్లాట్ నంబర్ 34కు సంబంధించి నకిలీ పత్రాలను సృష్టించి, వాటిని ఉపయోగించి విక్రయానికి ప్రయత్నించినట్లు ఆరోపణలు ఉన్నాయి. కీసర సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఇన్చార్జ్ సబ్ రిజిస్ట్రార్గా విధులు నిర్వహిస్తున్న డి. సోనీ, డాక్యుమెంట్ నంబర్ 720/1982కు సంబంధించి సమర్పించిన పత్రాలను పరిశీలించగా, అసలు రిజిస్ట్రేషన్ రికార్డుల్లోని వివరాలకు, సమర్పించిన పత్రాల్లోని వివరాలకు పొంతన లేదని గుర్తించారు. అసలు డాక్యుమెంట్ నాగారం గ్రామంలోని మరో ఆస్తికి సంబంధించిందని, అందులోని వివరాలను ఉపయోగించి రాంపల్లి గ్రామంలోని ప్లాట్కు సంబంధించి నకిలీ పత్రాలు సృష్టించినట్లు ప్రాథమికంగా గుర్తించారు. దీంతో సబ్ రిజిస్ట్రార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కీసర పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

దర్యాప్తులో భాగంగా నకిలీ పత్రాల తయారీ, వాటి వినియోగం, ఆస్తి విక్రయానికి చేసిన ప్రయత్నాలకు సంబంధించిన ఆధారాలను సేకరించారు. ఈ క్రమంలో అక్టోబర్ 17న నిందితులు మహమ్మద్ ఖదీర్ (అ2), రెగు రాజు (అ4)లను అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి కేసుకు సంబంధించిన పత్రాలు, నోటరీ స్టాంప్ పేపర్లు, మొబైల్ ఫోన్లు, ఇతర సంబంధిత వస్తువులను పంచుల సమక్షంలో స్వాధీనం చేసుకున్నారు.

ఈ వ్యవహారంలో నకిలీ పత్రాల సృష్టి, వినియోగం, వాటి ఆధారంగా ఆస్తిపై హక్కు ఉన్నట్లు చూపిస్తూ విక్రయ ప్రక్రియను ముందుకు తీసుకెళ్లిన అంశాలపై పోలీసులు తదుపరి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. కేసుతో సంబంధం ఉన్న ఇతర నిందితుల ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

**స్థిరాస్తుల కొనుగోలుదారులు అప్రమత్తంగా ఉండాలి**

స్థిరాస్తులు కొనుగోలు చేసే ముందు సంబంధిత సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ రికార్డులు, లింక్ డాక్యుమెంట్లు, యాజమాన్య హక్కులు, ఇతర సంబంధిత పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించాలని పోలీసులు ప్రజలకు సూచించారు. నకిలీ పత్రాలు, భూ మోసాలకు సంబంధించిన సమాచారం తెలిస్తే సమీప పోలీస్ స్టేషన్కు తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు.

# బతుకమ్మ వేడుకల్లో మహిళల భద్రతపై పోలీసుల అవగాహన

**సహచరి కార్యక్రమం ద్వారా సైబర్ నేరాలపై చైతన్యం..**
**మహిళల రక్షణ, భద్రతపై ప్రత్యేకంగా అవగాహన..**





నాచారం, అక్టోబర్ 17 (మనం న్యూస్) నాచారం పోలీస్ స్టేషన్ పరిధిలోని పాత మల్లాపూర్ గ్రామంలో దుర్గామాత ఆలయం సమీపంలో సహచరి బతుకమ్మ కార్యక్రమాన్ని పోలీస్ సిబ్బంది ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళల భద్రత, సైబర్ నేరాల నివారణపై ప్రత్యేక అవగాహన సమావేశం ఏర్పాటు చేశారు. బతుకమ్మ వేడుకల నేపథ్యంలో మహిళలకు భద్రతపై అవగాహన కల్పించడంతో పాటు, సైబర్ నేరగాళ్ల మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ మైబెల్లి, ఎస్ఐ గోవర్ధన్ పాల్గొని మహిళల భద్రతకు సంబంధించిన పలు అంశాలను వివరించారు. ఆన్లైన్ మోసాలు, అనుమానాస్పద ఫోన్ కాల్స్, లింకుల ద్వారా జరిగే సైబర్ నేరాల పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. వ్యక్తిగత సమాచారాన్ని అపరిచితులతో పంచుకోవద్దని, అనుమానాస్పద కార్యకలాపాలు ఎదురైతే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. పండుగల సమయంలో మహిళలు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా భద్రతా చర్యలపై అవగాహన పెంపొందించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని పోలీసులు వివరించారు. ప్రజలు పోలీసులకు సహకరిస్తూ సురక్షిత సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

# అర్హులైన గ్రాడ్యుయేట్లు ఓటర్లుగా నమోదు చేసుకోవాలి: తలసాని

**లీలా నగర్ లో రూ.6 లక్షలతో సీసీ రోడ్డు పనులకు శ్రీకారం..**
**కాలనీలో సమస్యల పరిష్కారానికి అధికారులకు ఆదేశాలు..**





సికింద్రాబాద్, అక్టోబర్ 17 (మనం న్యూస్) అర్హులైన ప్రతి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు చేసుకోవాలని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పిలుపునిచ్చారు. శనివారం అమీర్పేట డివిజన్ పరిధిలోని లీలా నగర్లో రూ.6 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కాలనీవాసులతో మాట్లాడిన ఎమ్మెల్యే వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రాత్రివేళల్లో వీధి దీపాలు వెలగక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని స్థానికులు తెలపడంతో, వెంటనే సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి లైట్లు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. చెత్త తరలింపుపై నిర్లక్ష్యం లేకుండా పర్యవేక్షించాలని సూచించారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, సమస్యలను తన దృష్టికి తీసుకొస్తే పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గ్రాడ్యుయేట్ ఓటరు నమోదు ప్రక్రియలో అర్హులందరూ భాగస్వాములు కావాలని, వచ్చే నెల 6వ తేదీ వరకు ఉన్న అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అర్హులను గుర్తించి నమోదు చేసుకునేలా అవగాహన కల్పించాలని సూచించారు. ఓటరు నమోదు, ప్రత్యేక ఓటరు సవరణ కార్యక్రమాల నిర్వహణలో ఎన్నికల సంఘం తీరుపై ఆయన విమర్శలు చేశారు.



# విద్యార్థుల ప్రయోజనాలే లక్ష్యంగా విద్యా సంస్కరణలు: ఓయూ వీసీ

**సకాలంలో ఫలితాల వెల్లడికి చర్యలు..**
**ఉపాధి అవకాశాలకు అనుగుణంగా యూజీ, పీజీ సిలబస్ రూపకల్పన..**

సికింద్రాబాద్, అక్టోబర్ 17 (మనం న్యూస్) ఉస్మానియా విశ్వవిద్యాలయంలో విద్యా, పరిపాలనా



వ్యవహారాలను మరింత సమర్థవంతంగా నిర్వహించడంతోపాటు పరీక్షా ఫలితాలను సకాలంలో ప్రకటించేందుకు ప్రాధాన్యత ఇవ్వాలని ఓయూ వీసీ కుమార్ మొలుగరం స్పష్టం చేశారు. శనివారం విశ్వవిద్యాలయ పరిపాలనా భవనంలో డీన్లు, విభాగాధిపతులు, బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్పర్సన్లతో నిర్వహించిన సమావేశంలో పలు కీలక అంశాలపై సమీక్షించారు. పనుల్లో జాప్యాన్ని నివారించి, సమన్వయం, జవాబుదారీతనంతో నిర్ణీత గడువులో బాధ్యతలు పూర్తి చేయాలని సూచించారు. మారుతున్న పరిశ్రమల అవసరాలు, ఉద్యోగ మార్కెట్ పరిస్థితులకు అనుగుణంగా యూజీ, పీజీ కోర్సుల సిలబస్ ను ఆధునికీకరించాలని పేర్కొన్నారు. పరిశోధన ప్రమాణాలను పెంచే దిశగా పీహెచ్డీ కోర్సు వర్క్ ను 12 క్రెడిట్లతో నాలుగు అంశాలుగా విస్తరించే ప్రతిపాదనను సమావేశంలో చర్చించారు. ఇందులో రీసెర్చ్ మెథడాలజీ, పరిశోధన నైతికత, ఏఐ, పరిశోధన విస్తృత అంశాలను చేర్చనున్నారు. యాప్ ఆధారిత ఆన్లైన్ హాజరు విధానాన్ని త్వరగా అమలు చేయాలని ఆదేశించారు. అనంతరం ఇటీవల మరణించిన ఆచార్య స్మితా సాంబ్రాణికి నివాళులర్పించి, రెండు నిమిషాలు మౌనం పాటించారు.

# చేవెళ్లలో హార్వెస్టర్ టైర్ కింద పడి మహిళ మృతి

**ఎన్కేపల్లి- కొత్తపల్లి మార్గంలో ఘటన..**
**మృతురాలి వివరాలు తెలిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి**

చేవెళ్ల, అక్టోబర్ 17(మనం న్యూస్): చేవెళ్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎన్కేపల్లి-కొత్తపల్లి మార్గంలో మణికంఠ ట్రేడర్స్ సమీపంలో శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో గుర్తుతెలియని మహిళ (35-40) మృతి చెందింది. హార్వెస్టర్ వాహనం (ఖీఎ-18-9363) టోయింగ్ డ్రాబ్బా కూర్చున్న మహిళ, వాహనం వెనుక టైర్ కింద పడటంతో తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతురాలి వివరాలు తెలిసిన వారు చేవెళ్ల పోలీస్ స్టేషన్: 8712663449 నంబర్కు సమాచారం ఇవ్వాలని కోరారు.

# కీసర ఇన్స్‌పెక్టర్‌పై ఏసీబీ ఉచ్చు..

**రూ.2.28 కోట్లకు పైగా అక్రమ ఆస్తులు గుర్తింపు!**

**ఇల్లు, కార్యాలయంతో పాటు ఆరు ప్రాంతాల్లో ఏకకాలంలో సోదాలు..**

**రూ.7 లక్షల నగదు, 60 తులాల బంగారం స్వాధీనం.. ఆస్తులపై కొనసాగుతున్న విచారణ**

కీసర, అక్టోబర్ 17 (మనం న్యూస్): ఆదాయానికి మించి ఆస్తులు కూడబెట్టారనే ఆరోపణలపై కీసర పోలీస్ ఇన్స్పెక్టర్ అంజనేయులుపై అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) కేసు నమోదు చేసింది. ఇన్స్పెక్టర్ నివాసం, కార్యాలయంతో పాటు మరో నాలుగు ప్రాంతాల్లో ఏకకాలంలో సోదాలు నిర్వహించిన అధికారులు, ఇప్పటివరకు రూ.2.28 కోట్లకు పైగా విలువైన ఆస్తులను గుర్తించినట్లు సమాచారం.

ఏసీబీ సోదాల్లో రూ.7 లక్షల నగదు, 60 తులాల బంగారంతో పాటు పలు ఆస్తులకు సంబంధించిన కీలక పత్రాలు లభ్యమైనట్లు తెలిసింది. సరూర్నగర్, ఎల్బీనగర్, పెరూర్, మిర్యాలగూడ ప్రాంతాల్లో రెండు ప్లాట్లు, రెండు ఇళ్లు, వ్యవసాయ భూములు ఉన్నట్లు అధికారులు గుర్తించినట్లు సమాచారం. వీటితో పాటు మారుతి విటారా బ్రెజా కారు, గృహోపకరణాలు, ఎలక్ట్రానిక్ వస్తువులను కూడా పరిశీలించారు.

గుర్తించిన ఆస్తుల అధికారిక విలువ రూ.2.28 కోట్లకు పైగా ఉన్నప్పటికీ, వాటి ప్రస్తుత మార్కెట్ విలువ మరింత ఎక్కువగా ఉండే అవకాశం ఉందని ఏసీబీ వర్గాలు భావిస్తున్నాయి. అలాగే హాలియాలో మరికొన్ని వ్యవసాయ భూములు ఉన్నట్లు విచారణలో వెల్లడైనట్లు సమాచారం. వీటికి సంబంధించిన పత్రాలు, ఆస్తుల కొనుగోలుకు వినియోగించిన నిధుల వివరాలపై అధికారులు ఆరా తీస్తున్నారు.

ఇదిలా ఉండగా, గతంలో రూ.5 లక్షల లంచం కేసులో అంజనేయులు అరెస్టయ్యారు. ప్రస్తుతం ఆయన చంచల్గూడ కేంద్ర కారాగారంలో ఉన్నారు. తాజాగా ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో పీటీ వారెంట్ ఆయనను కోర్టులో హాజరుపరిచేందుకు ఏసీబీ అధికారులు చర్యలు చేపడుతున్నట్లు తెలిసింది.



ఇన్స్పెక్టర్కు సంబంధించిన మరిన్ని ఆస్తుల వివరాలు వెలుగులోకి వచ్చే అవకాశముండటంతో ఏసీబీ విచారణ కొనసాగుతోంది. ఆస్తుల విలువ, వాటి మూలాలు, ఆదాయానికి మించిన ఆస్తులపై అధికారులు మరింత లోతుగా దర్యాప్తు చేస్తున్నారు.



## డబిల్పూర్లో వైభవంగా కొనసాగుతున్న శరన్నవరాత్రి ఉత్సవాలు

**అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన కొమ్ము సుధాకర్, దుద్దు శంకరయ్య, దుద్దు ప్రవీణ్ కుమార్**

మేడ్చల్, అక్టోబర్ 17: ( మనం జిల్లా ప్రతినిధి ):ఎల్లంపేట్ మున్సిపాలిటీ పరిధిలోని డబిల్పూర్ గ్రామంలో శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో వైభవంగా కొనసాగుతున్నాయి.ఈ సందర్భంగా శనివారం గ్రామంలోని శ్రీ పోచమ్మ ఆలయం వద్ద ఏర్పాటు చేసిన శ్రీ దుర్గామాత విగ్రహానికి గ్రామ పెద్దలు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు కొమ్ము సుధాకర్,దుద్దు శంకరయ్య,దుద్దు ప్రవీణ్ కుమార్ పాల్గొని చండీ హోమం,కుంకుమార్చన నిర్వహించారు.అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు.ఉత్సవాల్లో భాగంగా భక్తులకు బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు,మాజీ సర్పంచులు రాజమల్లారెడ్డి,గీత భాగ్యరెడ్డిల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ దుర్గామాత ఆశీస్సులతో ఎల్లంపేట్ మున్సిపాలిటీతో పాటు డబిల్పూర్ గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలు,ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లుగా తెలిపారు.రాష్ట్రంలో ఎల్నినో ప్రభావం తగ్గి,సమృద్ధిగా వర్షాలు కురిసి రైతులకు మేలు జరగాలని అమ్మవారిని వేడుకున్నట్లు పేర్కొన్నారు.శరన్నవరాత్రి ఉత్సవాలతో గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొనగా,భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు పండుగ కానుక..

## 81 మందికి దుస్తులు, షూల పంపిణీ

శామీర్ పేట్, అక్టోబర్ 17( మనం ): పట్టణ పారిశుద్ధ్య పరిరక్షణలో నిరంతరం శ్రమిస్తున్న కార్మికులకు దసరా పండుగ సందర్భంగా అలియాబాద్ మున్సిపాలిటీ ప్రత్యేక కానుక అందించింది. మున్సిపాలిటీ పరిధిలో పనిచేస్తున్న 81 మంది పారిశుద్ధ్య సిబ్బందికి ఒక్కొక్కరికి రెండు జతల దుస్తులు, ఒక జత షూలను పంపిణీ చేశారు. పండుగ వేళ



కార్మికుల సంక్షేమానికి ప్రాధాన్యమిస్తూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో పారిశుద్ధ్య కార్మికుల పాత్ర కీలకమని, ఎండా, వానలను లెక్కచేయకుండా వారు అందిస్తున్న సేవలు అభినందనీయమని మున్సిపల్ చైర్పర్సన్ కంఠం సిరిషా కృష్ణారెడ్డి పేర్కొన్నారు. కార్మికుల సేవలను గుర్తించి, పండుగ సందర్భంగా వారికి అవసరమైన దుస్తులు, షూలను అందజేసినట్లు తెలిపారు. పారిశుద్ధ్య సిబ్బంది సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ, విధుల నిర్వహణకు అవసరమైన సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకోవడం ముఖ్యమని ఆమె పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎన్. వెంకటరెడ్డి, శానిటరీ ఇన్స్పెక్టర్ విజయ్ , మున్సిపల్ మేనేజర్ వేణుగోపాల్, కౌన్సిలర్లు, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక సద్దుల బతుకమ్మ

**ఆడబిడ్డలకు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శుభాకాంక్షలు**



కాప్రా, అక్టోబర్ 17 (మనం న్యూస్): తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, ప్రకృతి ఆరాధనకు ప్రతీకగా నిలిచే సద్దుల బతుకమ్మ పండుగను మహిళలందరూ ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆకాంక్షించారు. సద్దుల బతుకమ్మ పర్వదినాన్ని పురస్కరించుకుని ఉప్పల్ నియోజకవర్గంలోని ఆడబిడ్డలందరికీ ఆయన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. తొమ్మిది రోజుల పాటు తీరొక్క పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి, ఆటపాటలతో తెలంగాణవ్యాప్తంగా నిర్వహించే బతుకమ్మ సంబురాలు రాష్ట్ర సంస్కృతీ వైభవాన్ని, సంప్రదాయాల గొప్పతనాన్ని ప్రపంచానికి చాటిచెబుతాయని పేర్కొన్నారు. సద్దుల బతుకమ్మ పండుగ ప్రతి ఇంటా ఆనందాన్ని, సౌభాగ్యాన్ని, సిరిసంపదలను నింపాలని ఆకాంక్షించారు. బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడబిడ్డల ఆత్మగౌరవానికి, మహిళల ఐక్యతకు, ప్రకృతిపై ఉన్న అపారమైన ప్రేమకు ప్రతీక అని బండారి లక్ష్మారెడ్డి అన్నారు. పూలను పూజిస్తూ ప్రకృతిని ఆరాధించే ఈ అపురూపమైన సంప్రదాయాన్ని భావితరాలకు అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో మహిళలు పోషించిన పాత్ర చిరస్మరణీయమని, రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమంలోనూ మహిళల భాగస్వామ్యం కీలకమని తెలిపారు. మహిళల గౌరవం, భద్రత, సంక్షేమం, ఆర్థిక స్వావలంబనకు ప్రాధాన్యమిస్తూ వారు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించేలా సమాజం అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ప్రతి ఆడబిడ్డ ముఖంలో చిరునవ్వు విరియాలని, ప్రతి ఇంటా సంతోషాలు వెల్లివిరియాలని, ప్రతి కుటుంబం ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాల వైభవాన్ని చాటిచెప్పే బతుకమ్మ పండుగను ఐకమత్యంతో, భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఈ సందర్భంగా కోరారు.



## భక్తిశ్రద్ధలతో దుర్గామాత మాలధారణ

**హైతాబాద్ లో ఆధ్యాత్మిక సందడి**

**అమ్మవారి అనుగ్రహం, గ్రామం మంచి కోసం భక్తుల దీక్షలు**

**ప్రతి రోజు ప్రత్యేక పూజలు, హోమాలతో ఆలయంలో భక్తిమయ వాతావరణం**

షాబాద్, అక్టోబర్ 17 (మనం న్యూస్): షాబాద్ మండల పరిధిలోని హైతాబాద్ గ్రామంలో దేవీ నవరాత్రుల సందర్భంగా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. గ్రామం మంచికోసం, అమ్మవారి అనుగ్రహం పొందాలనే సంకల్పంతో గ్రామానికి చెందిన భక్తులు భక్తిశ్రద్ధలతో దుర్గామాత (భవానీ) మాలధారణ చేశారు.

స్థానిక అమ్మవారి ఆలయంలో గురు భవానీల ఆధ్వర్యంలో భక్తులకు మంత్రోపదేశం చేసి, ఎర్రటి వస్త్రాలు, మాలలను ధరింపజేశారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రతి రోజు ప్రత్యేక పూజలు, హోమాలు, అభిషేకాలను నిర్వహిస్తున్నారు. అమ్మవారి నామస్మరణతో ఆలయ ప్రాంగణం భక్తిమయంగా మారింది.

**నియమ నిష్ఠలతో దీక్ష**

మాలధారణ చేసిన భక్తులు కఠినమైన నియమ నిష్ఠలను పాటిస్తూ, సాత్విక ఆహారం తీసుకుంటూ, నిత్యం అమ్మవారి నామస్మరణతో దీక్షను కొనసాగిస్తామని తెలిపారు. మాలధారణతో గ్రామంలో ఆధ్యాత్మిక సందడి నెలకొనగా, భక్తులు భక్తి పారవశ్యంలో మునిగిపోయారు. మాల ధరించిన వారిలో కావలి కుమార్, గంగిడి నరేందర్ రెడ్డి, గడ్డ గోవర్ధన్ రెడ్డి, కావలి నవీన్,అల్లాడ శివానందు,శిరీష, లావణ్య, అన్నపూర్ణ ఉన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలతో పాటు గ్రామ మహిళలు, పలువురు భక్తులు పాల్గొన్నారు.

# ప్రజల కష్టసుఖాల్లో అండగా ఉంటాం

**కాలనీ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం**

**ప్రజల సంక్షేమమే మా ప్రధాన లక్ష్యం... ఏనుగు సుదర్శన్ రెడ్డి**

**ప్రతాప్ సింగారం డబుల్ బెడ్రూమ్ కాలనీలో ఘనంగా దేవీ శరన్నవరాత్రి వేడుకలు**

**భక్తిశ్రద్ధలతో అమ్మవారిని దర్శించుకున్న బీజేపీ నేత**

**కాలనీవాసులతో మమేకమై సమస్యలను అడిగి తెలుసుకున్న సుదర్శన్ రెడ్డి**



ఘట్కేసర్ మనం న్యూస్, అక్టోబర్ 17: ప్రజల కష్టసుఖాల్లో ఎల్లప్పుడూ తోడుగా ఉంటూ, వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, మేడ్చల్ నియోజకవర్గ బీజేపీ ఇన్చార్జి, ఘట్కేసర్ మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు. ప్రజల సంక్షేమమే తమ ప్రధాన లక్ష్యమని, కాలనీ ప్రజలకు అన్ని విధాలుగా అండగా నిలుస్తామని భరోసా ఇచ్చారు.

మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఘట్కేసర్ సర్కిల్, పోచారం డివిజన్ ప్రతాప్ సింగారం డబుల్ బెడ్రూమ్ కాలనీలో నిర్వహిస్తున్న దేవీ శరన్నవరాత్రి మహోత్సవాల్లో కాలనీవాసుల ఆహ్వానం మేరకు ఆయన పాల్గొన్నారు. బీజేపీ నాయకుడు రాముతో కలిసి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు కొనసాగాయి.

### అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలి

ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ.. అమ్మవారి దివ్య ఆశీస్సులతో ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు ఆధ్యాత్మిక చింతనతోపాటు ప్రజల మధ్య ఐక్యతను, సోదరభావాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. పండుగలను అందరూ కలిసికట్టుగా జరుపుకోవడం ద్వారా సమాజంలో స్నేహభావం, పరస్పర సహకారం మరింత బలపడతాయన్నారు. ప్రజలందరూ సుఖశాంతులతో జీవించాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు.

### ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ

అమ్మవారి దర్శనం అనంతరం సుదర్శన్ రెడ్డి కాలనీవాసులతో ఆప్యాయంగా ముచ్చటించారు. వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకోవడంతోపాటు కాలనీలో నెలకొన్న సమస్యలు, మౌలిక సదుపాయాల అవసరాల గురించి ఆరా తీశారు. ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు ఎన్నికల సమయంలోనే కాకుండా నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని అభిప్రాయపడ్డారు. ప్రజల అవసరాలను గుర్తించి వాటి పరిష్కారానికి చొరవ చూపడమే నిజమైన ప్రజాసేవ అని పేర్కొన్నారు. కాలనీ అభివృద్ధికి అవసరమైన సహాయ సహకారాలను అందించేందుకు సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు.

### ప్రజల విశ్వాసమే మా బలం

ప్రజలతో మమేకమై వారి కష్టసుఖాల్లో భాగస్వాములు కావడమే తనకు అత్యంత సంతృప్తినిస్తుందని సుదర్శన్ రెడ్డి తెలిపారు. ప్రజల ఆదరాభిమానాలు, విశ్వాసమే తమకు బలమని పేర్కొన్నారు. ఏ సమస్య ఎదురైనా తన దృష్టికి తీసుకురావాలని, పరిష్కారానికి సాధ్యమైనంతవరకు కృషి చేస్తానని భరోసా ఇచ్చారు.

కాలనీ ప్రజలతో కలిసి పండుగ వేడుకల్లో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. ప్రజల మధ్య ఐక్యత, పరస్పర సహకారం ఉన్నప్పుడే కాలనీలు అభివృద్ధి చెందుతాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ సమాజాభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

### భక్తిశ్రద్ధలతో దేవీ శరన్నవరాత్రి వేడుకలు

ప్రతాప్ సింగారం డబుల్ బెడ్రూమ్ కాలనీలో దేవీ శరన్నవరాత్రి మహోత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. అమ్మవారి దర్శనానికి కాలనీవాసులు, మహిళలు, భక్తులు తరలివచ్చారు. ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఆధ్యాత్మిక వాతావరణంలో నిర్వహిస్తున్న ఉత్సవాలు కాలనీవాసుల మధ్య ఐక్యతకు వేదికగా నిలిచాయి.

ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి కాలనీ ప్రజలతో కలిసి కొంతసేపు గడిపి వారి యోగక్షేమాలను తెలుసుకున్నారు. పండుగ వేళ తమ ఆహ్వానాన్ని మన్నించి వచ్చి అమ్మవారిని దర్శించుకోవడంతోపాటు సమస్యలను అడిగి తెలుసుకున్నందుకు కాలనీవాసులు సంతోషం వ్యక్తం చేశారు.

### కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు

ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకుడు రాము, మహిళా మోర్చా నాయకురాలు సంఘపురం సుజాత ముదిరాజ్, మురళి గౌడ్, ముఖేష్ ముదిరాజ్, శివాజీ ముదిరాజ్, లక్ష్మీ, లావణ్య, అశోక్, అఖిల్, భరత్తోపాటు పలువురు నాయకులు, మహిళలు, కాలనీవాసులు, భక్తులు పాల్గొన్నారు.

ప్రజల సంక్షేమానికి ప్రాధాన్యమిస్తూ, వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని, ప్రజల కష్టసుఖాల్లో ఎల్లప్పుడూ అండగా నిలుస్తామని ఏనుగు సుదర్శన్ రెడ్డి పునరుద్ఘాటించారు.

# గాంధీ వైద్యుల ఘనత.. మూసుకుపోయిన శ్వాసనాళానికి విజయవంతంగా శస్త్రచికిత్స

**90-95 శాతం మూసుకుపోయిన శ్వాసనాళానికి క్లిష్టమైన ఆపరేషన్..**

**రూ.7-8 లక్షలు ఖర్చయ్యే చికిత్సను ఉచితంగా అందించిన వైద్య బృందం..**



సికింద్రాబాద్, అక్టోబర్ 17 (మనం న్యూస్) ప్రాణాపాయ స్థితిలో ఉన్న ఓ యువకుడికి గాంధీ ఆసుపత్రి వైద్యులు అరుదైన శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించి ఊరటనిచ్చారు. శ్వాసనాళం 90-95 శాతం వరకు మూసుకుపోవడంతో తీవ్ర శ్వాస ఇబ్బందులు ఎదుర్కొంటున్న భూపాలపల్లికి చెందిన 20 ఏళ్ల సందీప్కు అత్యంత క్లిష్టమైన శస్త్రచికిత్స చేసి ప్రాణాలు కాపాడారు. ప్రైవేటు ఆసుపత్రిలో రూ.7-8 లక్షల వరకు ఖర్చవుతుందని అంచనా వేసిన ఈ చికిత్సను గాంధీ ఆసుపత్రిలో పూర్తిగా ఉచితంగా నిర్వహించడం విశేషం. 2018లో పురుగుల మందు తాగడంతో చికిత్స పొందిన సందీప్కు వెంటిలేటర్ అమర్చిన సమయంలో శ్వాసనాళానికి సంబంధించి సమస్య తలెత్తింది. ప్రైవేటు ఆసుపత్రిలో సుమారు రూ.2.5 లక్షలు ఖర్చు చేసి చికిత్స పొందిన అనంతరం శ్వాసనాళంలో రంధ్రంతో బయటకు వచ్చాడు. ఆ తర్వాత శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు తలెత్తడంతో కోఠి ఆసుపత్రిలో చికిత్స పొందాడు. శ్వాసనాళం సన్నబడటంతో 2019 నుంచి 2022 వరకు ఏడుసార్లు డైలటేషన్ ప్రక్రియ నిర్వహించినా ఆశించిన ఫలితం లభించలేదు. దీంతో 2022 జూలైలో మాంట్గోమరీ ట్యూబ్ అమర్చారు. నాలుగేళ్ల అనంతరం ట్యూబ్ తొలగించుకున్న సందీప్ కు మళ్లీ శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు మొదలయ్యాయి. గురకతో పాటు సమస్య తీవ్రం కావడంతో వైద్యులను సంప్రదించగా, మరోసారి శ్వాసనాళంలో రంధ్రం చేయాల్సి రావచ్చని సూచించారు. ఈ పరిస్థితుల్లో ప్రైవేటు ఆసుపత్రిని సంప్రదించగా భారీ ఖర్చు అవుతుందని తెలిపారు. చివరకు ఓ ఈఎన్టీ వైద్యుడి సూచనతో గాంధీ ఆసుపత్రికి చేరుకున్న సందీప్ గాంధీ వైద్యులు పరీక్షలు నిర్వహించి శ్వాసనాళం దాదాపు పూర్తిగా మూసుకుపోయినట్లు గుర్తించారు. సెప్టెంబర్ 30, 2026న కార్డియోథొరాసిక్ సర్జరీ నిపుణులు డాక్టర్ జి. రవీంద్ర, డాక్టర్ పద్మలత, డాక్టర్ రాజశేఖర్, ఈఎన్టీ నిపుణులు డాక్టర్ నాగరాజు, డాక్టర్ రామజీ, అనస్థీషియా నిపుణులు డాక్టర్ మురళీధర్, డాక్టర్ సుచరితలతో కూడిన వైద్య బృందం అత్యంత క్లిష్టమైన శస్త్రచికిత్స నిర్వహించింది. శ్వాసనాళంలో మూసుకుపోయిన నాలుగు సెంటీమీటర్ల భాగాన్ని తొలగించి, మిగిలిన రెండు చివరలను కలిపి కుట్లు వేశారు. అనంతరం ఐసీయూ వైద్యులు, సిబ్బంది అందించిన ప్రత్యేక సంరక్షణతో సందీప్ కోలుకున్నాడు. ప్రస్తుతం శ్వాస ఇబ్బందులు, గురక పూర్తిగా తగ్గడంతో సంపూర్ణ ఆరోగ్యంతో ఇంటికి తిరిగి వెళ్తున్నాడు. ఇంతటి క్లిష్టమైన చికిత్సను విజయవంతంగా నిర్వహించి యువకుడికి కొత్త జీవితాన్ని అందించిన వైద్య బృందాన్ని పలువురు అభినందిస్తున్నారు. ఈ శస్త్రచికిత్స విజయవంతం కావడానికి అవసరమైన సహకారం అందించిన గాంధీ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఉషారాణి, డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ సునీల్ కుమార్, ఇతర ఉన్నతాధికారులకు సంబంధిత విభాగం వైద్యులు కృతజ్ఞతలు తెలిపారు.



# చేవెళ్ల మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

**బతుకమ్మ ఆటలతో సందడి చేసిన చైర్ పర్సన్, కౌన్సిలర్స్**

చేవెళ్ల, అక్టోబర్ 17 (మనం న్యూస్): రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గం చేవెళ్ల మున్సిపల్ కార్యాలయంలో శనివారం నాడు బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్పర్సన్తో పాటు మహిళా కౌన్సిలర్లు బతుకమ్మ ఆటలు ఆడి సందడి చేశారు. పండుగ వాతావరణంలో మహిళలు ఉత్సాహంగా పాల్గొని సంబరాలు జరుపుకున్నారు.

ఈ సందర్భంగా.....మున్సిపల్ చైర్పర్సన్ మాట్లాడుతూ..... బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్క ృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. తెలంగాణ ఆడపడుచులు ఎంతో భక్తిశ్రద్ధలతో జరుపుకునే ఈ పండుగ మన సంస్క ృతీ సంప్రదాయాలను చాటి చెప్పే గొప్ప పండుగ అని పేర్కొన్నారు. ఇలాంటి పండుగలు మహిళల్లో ఐక్యతను పెంపొందించడంతో పాటు తెలంగాణ సంస్కృతిని భావితరాలకు అందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మద్దెల శ్రీనివాస్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసేవే లక్ష్యం.. ప్రజల సంక్షేమమే ధ్యేయం

**కాంగ్రెస్ బలోపేతానికి యువతే కీలకం**

**సర్వోదయ సంకల్ప్ శిబిరంలో యువజన కాంగ్రెస్ నేత కేశపావుల వినోద్ కుమార్**

**ప్రజాస్వామ్య విలువల పరిరక్షణకు యువత ముందుండాలి**

**పదవుల కోసం కాదు.. ప్రజల కోసమే రాజకీయాలు**

**కాంగ్రెస్ ఆశయాలను క్షేత్రస్థాయికి తీసుకెళ్తాం**

ఘట్కేసర్ మనం న్యూస్ అక్టోబర్ 17: రాజకీయాలంటే కేవలం పదవులు, అధికారం కాదని.. ప్రజల పట్ల బాధ్యత, సమాజం పట్ల నిబద్ధత, ప్రజాసేవ పట్ల అంకితభావమే నిజమైన నాయకత్వానికి నిదర్శనమని ఘట్కేసర్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కేశపావుల వినోద్ కుమార్ పేర్కొన్నారు.

తెలంగాణ రాష్ట్రంలో తొలిసారిగా హైదరాబాద్లోని నాదర్గుల్-ఆదిభట్ల రోడ్డులో మూడు రోజులపాటు నిర్వహించిన సర్వోదయ సంకల్ప్ శిబిరం మూడో రోజు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, చారిత్రక నేపథ్యం, ప్రజాస్వామ్య విలువలు, సామాజిక న్యాయం, సమానత్వం, లౌకికవాదం తదితర అంశాలపై నిర్వహించిన శిక్షణ కార్యక్రమాల్లో అవగాహన పొందారు.



ఈ సందర్భంగా వినోద్ కుమార్ మాట్లాడుతూ.. యువతలో నాయకత్వ లక్షణాలను పెంపొందించడంతోపాటు ప్రజా సమస్యల పరిష్కారానికి క్షేత్రస్థాయిలో పనిచేసేలా ఈ శిబిరం దిశానిర్దేశం చేసిందన్నారు. సీనియర్ నాయకుల అనుభవాలు, మార్గదర్శకత్వం యువ నాయకులకు స్ఫూర్తినిచ్చాయని తెలిపారు.

**ప్రజల మధ్యనే ఉంటా.. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా!**

ప్రజల కష్టసుఖాల్లో భాగస్వాములై, వారి సమస్యలను గుర్తించి పరిష్కరించేందుకు నిరంతరం కృషి చేయడమే తన లక్ష్యమని వినోద్ కుమార్ స్పష్టం చేశారు. శిబిరంలో పొందిన శిక్షణను ఆచరణలో పెడుతూ గ్రామస్థాయి నుంచి కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు పనిచేస్తానన్నారు.

యువతను రాజకీయంగా చైతన్యవంతులను చేస్తూ ప్రజాసేవ వైపు నడిపించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ప్రజల విశ్వాసాన్ని చూరగొంటూ, వారి సంక్షేమానికి ప్రాధాన్యమిస్తూ ముందుకు సాగుతానన్నారు.

ప్రజల నమ్మకమే మా బలం.. ప్రజాసేవే మా సంకల్పం.. కాంగ్రెస్ సిద్ధాంతాలే మా మార్గమని కేశపావుల వినోద్ కుమార్ పేర్కొన్నారు.



## వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్లను సత్కరించిన ఎంపీ ఈటల రాజేందర్

కాప్రా, అక్టోబర్ 17 (మనం న్యూస్):మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు, బీజేపీ సీనియర్ నాయకులు ఈటల రాజేందర్ తన క్యాంపు కార్యాలయంలో తెలంగాణ రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహించి జాతీయ స్థాయిలో ప్రతిభ చాటిన ఇద్దరు తమిళ ఆర్య మాల (ఎస్సీ) సామాజిక వర్గానికి చెందిన వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్లతో పాటు వారి కోచ్ శ్రీమతి మమతను ఘనంగా సత్కరించారు.

నోయిడాలో సెప్టెంబర్ 18 నుంచి 20 వరకు నిర్వహించిన డబ్ల్యూపీసీ ఇండియా నేషనల్ ఛాంపియన్షిప్-2026లో అమ్ముగూడకు చెందిన కమలేష్ మోనిషా టీన్-1, 67.5 కేజీల విభాగంలో ప్రథమ స్థానం సాధించారు. కందిగూడకు చెందిన ఎస్. రక్షిత టీన్-3 డెడ్లిఫ్ట్ 82.5 కేజీల విభాగంలో ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచి విజయం సాధించిన క్రీడాకారిణులను ఎంపీ ఈటల రాజేందర్ అభినందించారు. వారి విజయానికి కృషి చేసిన కోచ్ మమతను ప్రత్యేకంగా ప్రశంసించారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ, క్రీడాకారిణులు భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించేలా తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. రాబోయే కోచింగ్, భవిష్యత్ పోటీలకు అవసరమైన ఆర్థిక సహాయం కేంద్ర క్రీడా మంత్రిత్వ శాఖ నుంచి అందేలా కేంద్ర క్రీడా మంత్రితో మాట్లాడతానని తెలిపారు. ప్రతిభ కలిగిన క్రీడాకారులను ప్రోత్సహించేందుకు పూర్తి మద్దతు అందిస్తానని భరోసా ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ రాష్ట్ర నాయకులు సంగోధి పరమేష్ కుమార్, మల్కాజిగిరి జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు కె. సుధాకర్, తమిళ జ్యోతిష్యులు, పూజారి ఎస్. మహేష్ కుమార్, మల్కాజిగిరి జిల్లా ఎస్సీ మోర్చా కోశాధికారి వెంకట్ జైసింహ, బీజేపీ సీనియర్ నాయకులు జె. కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.





## ఆపరేషన్ రోప్‌తో రహదారి ఆక్రమణలకు చెక్

**పద్మారావు నగర్ నుంచి ముషీరాబాద్ చౌరస్తా వరకు తొలగింపులు..**

**ఆక్రమణదారులకు జరిమానాలు విధించిన ట్రాఫిక్ పోలీసులు..**



సికింద్రాబాద్, అక్టోబర్ 17 (మనం న్యూస్) నగరంలో ట్రాఫిక్ సమస్యల నివారణ, రహదారులపై సాఫీగా వాహనాల రాకపోకలకు ఆటంకం కలగకుండా చిలకలగూడ ట్రాఫిక్ పోలీసులు చేపట్టిన ఆపరేషన్ రోప్ (ఆర్ఓపిఈ) లో భాగంగా ఆక్రమణల తొలగింపు చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా పద్మారావు నగర్ లోని గాంధీ ఆసుపత్రి వెనుక వైపు నుంచి ముషీరాబాద్ చౌరస్తా వరకు రహదారులపై ఉన్న ఆక్రమణలను తొలగించారు. రహదారులపై అనధికారికంగా ఏర్పాటుచేసిన ఆక్రమణల కారణంగా వాహనదారులు, పాదచారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తగ్గించడమే లక్ష్యంగా ఈ చర్యలు చేపట్టినట్లు చిలకలగూడ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ జగన్ రెడ్డి తెలిపారు. రహదారులపై వాహనాల రాకపోకలకు ఆటంకం కలిగించే విధంగా వ్యవహరించేవారిపై చర్యలు తీసుకోవడంలో భాగంగా ఆక్రమణదారులకు చలానాలు విధించామన్నారు. ట్రాఫిక్ క్రమబద్ధీకరణతో పాటు ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడటమే ఆపరేషన్ రోప్ ప్రధాన ఉద్దేశమని ఆయన పేర్కొన్నారు.

నగరంలోని ప్రధాన రహదారులు, రద్దీ ప్రాంతాల్లో ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ రహదారులపై ఆక్రమణలకు దూరంగా ఉండాలని, ట్రాఫిక్ నిర్వహణకు సహకరించాలని ప్రజలకు సూచించారు.

## జవహర్నగర్ డంపింగ్ యార్డ్ మరో ఫ్లోరైడ్ సమస్యలా మారింది

**తరలింపుపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు: బీజేపీ నేత ఏనుగు సుదర్శన్ రెడ్డి**

**కార్మికనగర్లో పల్లె నిద్ర.. సమస్య పరిష్కారమయ్యే వరకు పోరాటం**



జవహర్నగర్, అక్టోబర్ 17 (మనం న్యూస్) జవహర్నగర్ డంపింగ్ యార్డ్ పరిసర ప్రాంతాల ప్రజలు దుర్వాసనతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బీజేపీ మేడ్చల్ నియోజకవర్గ ఇన్చార్జి ఏనుగు సుదర్శన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. డంపింగ్ యార్డ్ తరలింపుపై ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. శుక్రవారం రాత్రి కార్మికనగర్లో నిర్వహించిన పల్లె నిద్ర కార్యక్రమంలో పాల్గొన్న ఆయన స్థానిక సమస్యలను ప్రస్తావించారు. డంపింగ్ యార్డ్ నుంచి వెలువడుతున్న దుర్వాసనతో స్థానికులు నరకయాతన అనుభవిస్తున్నారని, ప్రజల ఆరోగ్యంపై ప్రభుత్వం తక్షణమే స్పందించాలని డిమాండ్ చేశారు. గతంలో డంపింగ్ యార్డ్ను తరలిస్తామని ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే మల్లారెడ్డి విస్మరించారని ఆరోపించారు. డంపింగ్ యార్డ్ ప్రభావంతో సుమారు 20 లక్షల మంది ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కార్మికనగర్లోని సుమారు 8 వేల మంది ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారని పేర్కొన్నారు.

డంపింగ్ యార్డ్ కారణంగా చర్మ, శ్వాసకోశ సమస్యలు సహా పలు అనారోగ్య సమస్యలపై స్థానికులు ఆందోళన చెందుతున్నారని తెలిపారు. కార్మికనగర్లో అంగన్వాడీ కేంద్రం, ఆసుపత్రి, పాఠశాల వంటి కనీస సౌకర్యాలు కూడా లేకపోవడం దురదృష్టకరమన్నారు. ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు డంపింగ్ యార్డ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. ప్రభుత్వం వెంటనే స్పందించి డంపింగ్ యార్డ్ తరలింపునకు చర్యలు చేపట్టాలని, లేనిపక్షంలో బీజేపీ ఆధ్వర్యంలో ఆందోళనలను ఉధృతం చేస్తామని సుదర్శన్ రెడ్డి హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ జవహర్నగర్, చంద్రపురి డివిజన్ల అధ్యక్షులు కళికోట కమలాకర్, కర్లపూడి జోగారావు, పార్టీ నాయకులు, వివిధ మోర్చాల ప్రతినిధులు, స్థానిక కార్యకర్తలు పాల్గొన్నారు.